
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

## కాళరాత్రి

### రాచకొండ వాసంతి



అక్టోబర్ 31, 1984. ఆ రోజు సూర్యోదయం చాలా ప్రశాంతంగా అయింది. పక్షులు గూళ్ళు వదిలి ఆహారం కోసం బయల్దేరాయి. సుషుప్తావస్థలోంచి లోకం చైతన్యమవుతోంది. బెడ్ కాఫీ తాగి బద్ధకంగా కిటికీలోంచి చూస్తూ పక్షుల కిలకిలారావములు వింటూ వెచ్చని సూర్య కిరణాలను ఆస్వాదిస్తూ ఏవో మధురానుభూతుల్ని తలచుకుంటూ పడుకున్నాను.

"ఇక లేస్తారా? డ్యూటీకి టైమవుతోంది'' శ్రీమతి కేక.

షాక్ కొట్టినట్లు మంచం మీంచి దూకి బాత్రూమ్‌లో దూరాను. రాత్రి అనుభవం తాలూకు మధురానుభూతి దూరమైంది. అరగంటలో తయారై టిఫిన్ చేసి సైకిలెక్కాను.

భారతదేశానికి పశ్చిమాన గుజరాత్ రాష్ట్ర సరిహద్దులో ఒక ఫార్వర్డ్ బేస్‌లో ఉండేవాడిని. విమానాల్లో టెక్నికల్ పని చేసేవాడ్ని. డ్యూటీ రొటీన్‌గా గడిచిపోయింది. మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతంలో వర్కింగ్ అవర్స్ అయ్యే ముందు లాంగ్ సైరన్ వినబడింది. అది ఎమర్జెన్సీకి సంకేతం. పద్ధతి ప్రకారం పది నిముషాల్లో బేస్ హెడ్ క్వార్టర్స్ భవనం దగ్గర అందరం సమావేశమయ్యాం.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మమ్మల్ని ఉద్దేశించి–

"బోయ్స్! ఈరోజు మన భారతదేశ చరిత్రలో మరచిపోలేని మరో దుర్ఘటన జరిగింది. అలనాడు మన జాతిపిత మహాత్మాగాంధీని కొందరు దుండగులు కాల్చి చంపారు. ఈనాడు మన ప్రియతమ నాయకురాలు, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని ఆమె అంగరక్షకులే కాల్చి చంపారని ఇప్పుడే వార్త అందింది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో మన జాతి వైరి అయిన పాకిస్తాన్ ఏ విధమైన ఆకస్మిక దురాక్రమణ చేయకుండా మనం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

అందువల్ల మీరందరూ ఒక గంట లోపు సమయంలో పూర్తిగా తయారై రైఫిల్స్, ఆయుధ సామగ్రిని తీసుకుని వార్ ఎక్సర్‌సైజ్‌కు సిద్ధంకండి. మన భారతదేశ అఖండతను కాపాడాల్సిన తరుణం ఆసన్నమైంది. డిస్‌పర్స్, జైహింద్'' అన్నాడు.

అది విన్న మాకందరికీ దిగ్భ్రాంతి కలిగింది. ఐనా వెంటనే కార్యోన్ముఖులమయ్యాము. నేను ఇంటికెళ్లి భోజనం చేసి బెడ్డింగ్ సర్దుకుని మంచినీళ్ళ బోటిల్ నింపుకుని శ్రీమతికి రాత్రిళ్ళు సైరన్ వస్తే ఏం చేయాలో వగైరా జాగ్రత్తలన్నీ చెప్పి సైకిలెక్కి బేస్ ఆఫీస్‌కి చేరుకున్నాను. అప్పటికే చాలామంది ఆర్మరీ (ఆయుధాగారం) నుంచి రైఫిల్స్, బుల్లెట్స్ తీసుకుని అసెంబుల్ అవుతున్నారు. మూడు గంటలకు మళ్ళీ సైరన్ మోగింది.

బేస్ కమాండర్ గ్రూప్ కెప్టెన్ తుషార్‌సేన్ అందర్నీ ఉద్దేశించి చిన్న ప్రసంగం చేసారు. మళ్ళీ ఆర్డర్స్ వచ్చేవరకూ చాలా జాగ్రత్తగా అటెంటివ్‌గా ఉండమని చెప్పారు.

ఆ తరువాత మమ్మల్నందర్నీ సుమారు ఇరవై బ్యాచ్‌లుగా విడదీసారు. మాకు నిర్దేశించబడిన శక్తిమాన్ ట్రక్కుల్లోకి ఎక్కాము. అన్నీ తలోవైపుకీ బయల్దే

రాయి.

ఒకప్రక్క అరేబియా సముద్రం ఎప్పుడూ అల్లకల్లోలంగా వుంటుంది. ఇంకోవైపు శతృభూభాగం. మా వెనుక అఖండ భారతదేశం. ఈ గడ్డమీద పుట్టిన ప్రతివాడూ గర్వపడాల్సిన దేశం. జాతి, మత, భాషా బేధాలెన్ని వున్నా ఒకటిగా వున్న దేశం. సకల మానవాళికీ శాంతి సందేశాన్ని చాటిన దేశం. అటువంటి దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడ్డానికి దేశ సరిహద్దుల్లో వున్నాము.

అలనాడు వివేకానందుడు దేశ దేశాల్లో మ్రోగించిన శంఖారావం ఇప్పటికీ చెవుల్లో మారుమ్రోగుతుందా అన్నట్లు వుంది ఈ శక్తిమాన్ ట్రక్కుల హోరు. ఇంతలో ఒక జవాను గట్టిగా అరిచాడు ''బోలో స్వతంత్ర భారత్‌కీ...జై''. అందరం శృతి కలిపి ''జై'' అన్నాం. ''భారత్‌మాతాకీ జై.'' ఈ విధంగా జయజయధ్వానాలతో దిక్కులు పిక్కటిల్లాయి. అందరం చాలా ఉద్వేగంతో వున్నాము.

• • •

నేను ఎక్కిన ట్రక్‌లో ఇరవై నాలుగుమంది వున్నాము. బేస్‌కు చుట్టూ పది కిలోమీటర్ల పరిధిలో ప్రతి కిలోమీటరుకు ఒక గార్డు పోస్టు వుంది. ఇద్దరిద్దర్ని ఒక్కో పోస్టులో దించి ట్రక్కు వెళ్లిపోయింది. నేనూ, లోకేష్‌పాండే ఒక చోట దిగాము. దిగిన వెంటనే ట్రెంచ్ క్లీన్ చేసుకుని పరిసరాలు శుభ్రపరచుకున్నాము.

ఆ ప్రాంతమంతా ముళ్ళ పొదలతోనూ, రెల్లుగడ్డితోనూ చీదరగా వుంది. అందువల్ల జీపులోగానీ, సైకిల్‌మీదగానీ ఎవరైనా రావడానికి అవకాశం వుంది. కానీ కాలినడకన చాలా కష్టం. ఒకవైపు నుంచి సముద్రపు గాలి రివ్వున వీస్తోంది. ఆకాశం నిర్మలంగా ప్రశాంతంగా వుంది. కానీ ఆ ప్రశాంతత వెనకాల ఏదో తెలియని గుబులు. చెప్పలేని ఆరాటం. మెల్లగా చీకటికి పడుతోంది.

నక్షత్రాల కాంతి చక్కగా తెలుస్తోంది. మా ఇద్దరి దగ్గరా టార్చిలైట్లు వున్నాయి. కబుర్లు చెప్పుకుంటూ చాలాసేపు కాపలా కాశాం. అలవాటులేని పనివల్లో, తెలియని గుబులువల్లో త్వరగా అలసట అనిపించింది. రాత్రి పది గంటల ప్రాంతంలో మేము తెచ్చుకున్న పాకెట్లు విప్పి భోజనం అయ్యిందనిపించాం.

రాత్రి ఎయిర్‌రైడ్ జరిగినా భయం లేదు. ట్రెంచ్ క్లీన్‌గా వుంది కాబట్టి అందులో దూకవచ్చు. కానీ ఆ ప్రాంతం విషపూరితమైన పాములకు ప్రసిద్ధి. ... మవన్నె త్రాచులు, ఇసుకరంగులో వుండే రక్త... రీలు, అరచెయ్యి సైజులో వుండే ఎర్రతేళ్ళు ... చాలా ప్రమాదకరమైనవి ఉన్నాయి. వాటిల్నుం... రక్షించుకోవడానికి మేము యాంకిల్ బూట్స్ తొ... క్కుని పైనుంచి యాంక్లెట్స్ కూడా కట్టుకున్నాం. అందువల్ల కాళ్ళకి పిక్కలవరకు రక్షణ వుంటుంది.

రాత్రయ్యేకొద్దీ సముద్రపు గాలి వణికిస్తోంది. పై... అలవాటులేని డ్యూటీ. చొక్కా చేతులు కిందకు దింపుకుని పైనుంచి జెర్సీలు వేసుకున్నాం. నేను తలకి మఫ్లరు చుట్టుకున్నాను. పాండే తన మంకీకాప్ తగిలించుకున్నాడు.

ఇద్దరం అటూ ఇటూ తిరుగుతూ మెల్లగా మాట్లాడుకుంటూ రైఫిల్స్ భుజాలు మార్చుకుంటూ తిరుగుతున్నాం. పాండే తన రేడియం డయల్ రిస్ట్‌వాచీ చూసుకుని ''రాజూ భాయ్ ఇప్పుడు పదకొండు గంటలయింది. నిన్న రాత్రి కూడా వేరే డ్యూటీ చేసాను. దాంతో కళ్ళు మూతలు పడుతున్నాయి'' అన్నాడు.

''మరేం చేద్దాం'' అన్నాను.

''నేనో రెండుగంటలు పడుకుంటాను. నన్ను ఒంటిగంటకు నిద్రలేపు. అప్పుడు నువ్వో రెండుగంటలు పడుకోవచ్చు'' అన్నాడు.

''సరే పడుకో'' అన్నాను.

రైఫిల్ పక్కన వుంచి దర్రీమీద పడుకుని బ్లాంకెట్ ముసుగెట్టాడు. తొందరగానే గాఢనిద్రలోకెళ్లిపోయాడు. అతన్ని చూస్తే పాపం జాలేసింది. అప్పట్నించి నేను ఒంటరిగా డ్యూటీ చేయసాగాను.

దృష్టి పశ్చిమ దిక్కునే వుంచి అటూ ఇటూ తిరుగుతూ బూట్స్ చప్పుడు చేసుకుంటూ సుమారు అరగంటసేపు గడిపాను. కాలం జరగడం లేదనిపించింది.

సముద్రపు గాలి రెల్లు పొదల్లోంచి హోరున వీస్తూ వికృతమైన శబ్దాలు చేస్తోంది.

చలి కూడా ఎక్కువైంది. నక్షత్రాల వెలుగులో ముళ్ళపొదలు ఎలుగుబంటుల్లా వున్నాయి. టార్చిలైటు ఎక్కువగా వేయకూడదని ఆర్డరు. శత్రుభయం ఏమీ లేనట్టే. కారణం యుద్ధ విమానాల కదలికలు లేవు. ఇక మిగిలిందల్లా పాములు, అడవి పందులు. వాటిల్ని టాకిల్ చేయడానికి మాకు ప్రత్యేకమైన శిక్షణ ఏమీ ఇవ్వలేదు. ఆర్మీలో కమాండోస్‌కి ప్రత్యేక శిక్షణ వుంటుంది. కానీ మాకులేదు. అందువల్ల ఆదమరచి ఉండకూడదని బూట్లు చప్పుడు చేసుకుంటూ చాలాసేపు తిరిగాను.

రిస్టువాచీ చూసుకుంటే ఇంకా పన్నెండు కూడా అవలేదు. అనుమానం వచ్చి చెవికాన్చి చూస్తే బైఫోరా. టిక్‌టిక్‌మంటోంది. పాపం దాని తప్పేమీ లేదు. కాలం గడవడం ఇంత కష్టమా అని మొదటిసారి అనిపించింది.

దూరంగా నక్కలు ఊళ వేస్తున్నాయి. ఎక్కడో గు...



## భయం

''ఒరేయ్ సుబ్బారావ్! దెయ్యాలు ఎందుకురా ఎప్పుడూ ఊరి చివరనే వుంటాయ్!'' సందేహంగా అడిగాడు కామేశం.

''మనుష్యులంటే వాటికి చచ్చేంత భయంరా. అందుకని...'' అన్నాడు సుబ్బారావ్.

-జి.నాగేశ్వరరావు (చోడవరం)

## ప్రేమ

''ఈ కొత్త సంవత్సరంలో ఏం చేయబోతున్నావ్?'' కామేశ్వరి అడిగింది రామేశ్వరిని.

''ఇంతకాలం ప్రేమిస్తున్నానంటూ వెంటబడిన ఆ సుభాష్‌కు ఐ లవ్ యూ చెప్పబోతున్నాను'' చెప్పింది కామేశ్వరి.

''మరి నా కడుపులో పెరుగుతున్న సుభాష్ బిడ్డ సంగతి?''

## చూపు

''మొన్న ఆ పెళ్లి సంబంధం వద్దన్నావ్, ఇప్పుడు కావాలంటున్నావేమిటి?'' అడిగాడు భూపాలం.

''వృత్తిరీత్యా రోజుకు పన్నెండు గంటలు అన్నిటినీ ఒక కంటితో చూడడం అలవాటుకదా. రెండు కళ్లతో చూసాను. అదే పొరపాటయింది'' సంజాయిషీ ఇచ్చాడు కెమెరామెన్ కపాలం.

## సిగ్గు

''ఏమండీ! మొదటి రాత్రి నేను సిగ్గుపడాలిగానీ మగవారు మీరెందుకు సిగ్గుపడుతున్నారు?'' అడిగింది మంగతాయారు తన భర్తని.


''కనీసం నన్ను ఫాలో అవుతావని'' చెప్పాడు భర్త.

## నరకం

''చిత్రగుప్తా! ఇది ఏమి? ఈ తెరయందు నరకము కనిపించుచున్నది?'' అడిగాడు భూలోక విహారానికొచ్చిన యమధర్మరాజు టీవీలో దృశ్యం చూస్తూ.

''అది నరకం కాదు ప్రభూ! భూలోకవాసులు చూచు డైలీ సీరియల్. మనకు రెండో కోణములో కనిపించుచున్నది.''

- శాలిని (తుర్లపాడు)



గూబ కూసింది. ముళ్ళచెట్లు విరగబోసుకున్న దయ్యాల్లా ఉన్నాయి. చలిగా వుంది. అంతకంటే ఎక్కువగా గుండె బిక్కుబిక్కుమంటోంది. కాస్సేపు ఒక రాయిమీద కూర్చున్నాను.

మనస్సు నిలకడగా ఉంచడానికి ప్రయత్నం చేసాను. కానీ ఏవో ఆలోచనలతో గజిబిజిగా వుంది. ఏ ముళ్ళపందైనా వస్తే ఏం చేయాలి? ఏదో కదిలిన చప్పుడు. వెంటనే టార్చ్ వేసాను. బహుశా ఉడుము అనుకుంటా వేగంగా తుప్పల్లోకి పారిపోయింది. గుబులుతో గుండె దడదడలాడింది. లేచి కాస్సేపు పచార్లు చేసాను.

ఎందుకైనా మంచిదని రైఫిల్‌కున్న బాయ్‌నెట్ కుదు తీసి పక్కనపెట్టి రైఫిల్‌లో పదిరౌండ్లు లోడ్‌చేసి సేఫ్టీ కాచ్ లాక్ చేసి వుంచాను. సమయం ఆగిపోయినట్లు నెమ్మదిగా గడుస్తోంది. ఒక గంట గడిస్తే చాలు పాండేని నిద్ర లేపొచ్చు.

భయానికి తోడు చలి ఎక్కువై గజగజలాడిస్తోంది. మనస్సు డైవర్ట్ చేయాలని ప్రయత్నం చేసాను. ఏవో చిన్ననాటి తీపిగురుతులు జ్ఞప్తికి తెచ్చుకున్నా మస్తిష్కంలోని తెరపై ఏదీ నిలకడగా ఉండట్లేదు. ఒకప్రక్క కాళ్ళు పీకుతున్నాయి.

భుజానికి 303 రైఫిల్ బరువు ఎక్కువవుతున్నట్లు అనిపిస్తోంది. చిన్నప్పుడు గోదావరి కాలువల్లో ఈత కొట్టడాలు, వీధిలో దొంగాటలు, జంగంవారి తోటలో దొంగతనంగా కోసి తెచ్చిన మామిడికాయలు ముక్కలు చేసి ఉప్పుకారం నంజుకు తినే ఆ రోజులే బాగుండేవి.

మేడమీద ఉండే షావుకారుగారి అమ్మాయి రాధ చూస్తుండగా బొంగరాలు ఆడేవాళ్ళం. బొంగరం కింద పడకుండా డైరెక్ట్‌గా అరచేతిలో పడేటట్లు వేయడం చాలా గొప్పగా ఉండేది. ఇంతకీ ముళ్ళపందుల గుంపు వస్తే ఏం చేయాలి? వెంటనే ట్రెంచ్‌లోకి దూకడమే. చిన్నప్పుడు నిడదవోలు వంతెన నుంచి కాలువలోకి దూకేవాళ్ళంకదా. పాండే గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. కొంపదీసి నాదస్వరం లాంటి ఆ గుర్రుకు పాములు రావుకదా. ఎందుకేనా మంచిదని టార్చివేసి చూస్తూ చూసాను. అటువంటి ప్రమాదం ఏమీలేదు.

మళ్ళీ టైము చూసాను. ఇంకా అరగంట టైముంది. కాళ్ళు లాగుతుంటే ఒక రాయిమీద కూర్చుని రైఫిల్ రెండు కాళ్ళ మధ్య నుంచి సపోర్టు తీసుకున్నాను. చలి ఎక్కువైంది. కళ్ళు మూసుకుపోతున్నాయి. నిద్రాదేవత ఆవహిస్తోంది. పాండే గుర్రు జోలపాటలా వుంది.

అలా కూర్చునే కునికిపాట్లు పడుతూ, గాఢ నిద్రలోకి జారిపోయాను. ఎంతసేపు నిద్రపోయానో తెలియదుగానీ ఏదో శబ్దానికి మెలకువ వచ్చింది. కళ్ళు మగతగా వుండి తెరుచుకోవడంలేదు. దూరంగా జీపు వస్తున్న శబ్దం. లేద్దామంటే ఒళ్ళు సహకరించడంలేదు. కాళ్ళు తిమ్మిర్లెక్కి ఉన్నాయి. తాళ్ళతో బంధించినట్లు కాళ్ళు కదలడంలేదు. పూర్తిగా మెలకువ వచ్చింది. జీపు హెడ్‌లైట్ల కాంతి మెల్లగా దగ్గరవుతోంది. కిందకి చూస్తే నక్షత్రాల కాంతిలో కాళ్ళకి చుట్టుకున్న పాము మిలమిల మెరుస్తోంది. శరీరం జలదరించింది. గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నట్లు దడదడలాడుతోంది.

అంత చలిలోనూ చెమట్లు పట్టసాగాయి. భయం, వెర్రి నీరసం ఆవహించాయి. టార్చిలైటు ఎప్పుడో జారిపోయింది. రైఫిల్ కాళ్ళ మధ్యలో బిగుసుకుపోయింది. పాము మాత్రం వెచ్చగా, హాయిగా నిద్రపోతోంది. నాకు మాత్రం నవనాడులూ కృంగిపోతున్నాయి.

క్రమంగా జీపు దగ్గరవుతోంది. బహుశా ఆర్డర్లీ ఆఫీసర్ చెకింగ్‌కు వస్తున్నట్లుంది. కూర్చునుండడం చూసాడంటే గ్యారంటీగా తిడతాడు. ఛార్జిషీటు ఇచ్చినా ఆశ్చర్యంలేదు. లేద్దామంటే పాముకు నిద్రాభంగమై ఏమైనా చేస్తుందేమోనని భయం. చెమట్లు కారుతున్నాయి. నోట మాట రావడంలేదు. అతి కష్టంమీద పాండేని పిలిచాను.

కానీ నా మాట నాకే సరిగ్గా వినబడడంలేదు. కాస్సేపటికి పాండేలో కదలిక వచ్చింది. జీపు హార్న్ సౌండ్ వినపడుతోంది. నాకు కళ్ళు తిరుగుతున్నాయి. పాములో చలనం వచ్చింది. మెల్లగా కదుల్తోంది. నేనేమాత్రం కదిలినా అది తన ప్రతాపం చూపిస్తుంది. పాండే ఒళ్ళు విరుచుకుంటున్న అలికిడి వినబడింది. నాకు స్పృహ తప్పుతోంది. జీపు బాగా దగ్గరైంది. ఆ తర్వాత ఏం జరిగిందో నాకు తెలియలేదు.

• • •


చల్లటి నీళ్ళు ముఖంమీద పడడంతో స్పృహలోకొచ్చాను. పాండే నన్ను లేవదీసి కూర్చోబెట్టాడు. బాటిల్లో నీళ్ళు త్రాగించాడు. కొద్దిసేపటికే తేరుకున్నాను. జీపు హెడ్‌లైట్ల కాంతిలో చచ్చి పడున్న పాము కనిపించింది. ప్రాణం లేచొచ్చింది.

''జాగ్రత్తగా డ్యూటీ చేయండి'' అంటూ ఆర్డర్లీ ఆఫీసరు జీపు ఎక్కి వెళ్ళిపోయాడు. ఆ తర్వాత లోకేష్ పాండే జరిగిందంతా చెప్పాడు. లక్కీగా ఆర్డర్లీ ఆఫీసరొచ్చే సమయానికి పాండే అలర్ట్ కావడంతో కథ సుఖాంతమైంది.

ఈ సంఘటన జరిగి ఇప్పటికి పదహారు సంవత్సరాలయ్యింది. అయినా ఆ 'కాళ' రాత్రిని తలచుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది.

★

## టోకియోను నేలమట్టం చేసిన భూకంపం



అతి భయంకరమైన భూకంపం ఎనభై సంవత్సరాలక్రితం టోకియోలో వచ్చింది. సెప్టెంబర్ 1, 1923న సంభవించిన ఈ భయానక భూకంపంవల్ల జపాను నగరమైన టోకియో భూమట్టమైపోయింది. టోకియోలో మధ్యాహ్నం పన్నెండు గంటల సమయంలో ఇళ్ళల్లో అనేక మంది స్టవ్‌లమీద వంటలు చేసుకుంటున్నారు. అప్పుడు హఠాత్తుగా ఎక్కడో భూమి క్రింద శబ్దం ప్రారంభమయింది. వెంటనే భూమి మూడుసార్లు కంపించిపోయింది. ఆ తరువాత ఆరుగంటలదాకా ప్రతి రెండేసి నిముషాలకి చిన్న చిన్న కంపనలు వస్తూనే వున్నాయి.

ఆ సమయంలో మండుతున్న స్టౌలు తలక్రిందులై వెంటనే ప్రతిచోటా పెద్ద పెద్ద మంటలు బయలుదేరాయి. వాటర్ మెయిన్‌లు పగిలిపోయి మంటలు ఆర్పడానికి ఏ సౌకర్యం కనిపించలేదు. అనూహ్యంగా సుడిగాలులు బయలుదేరాయి. అందరి శరీరాలమీద నిప్పులు పడ్డాయి. అప్పుడు ఈ మంటలవల్ల బయలుదేరిన వేడి తీవ్రత అర్ధ రాత్రి కూడా 100 డిగ్రీల ఫారన్‌హీట్‌పైబడి వుంది. వేలాదిమంది జనం మంటల్లో కాలిపోయారు. అనేకమందిమీద ఇళ్ళు కూలి ప్రాణాలు కోల్పోయారు. అప్పటి టోకియో భూకంపం ఫలితంగా 1,00,000 మంది మరణించారు. అర మిలియను ఇళ్ళు పూర్తిగా నాశనమైపోయాయి. వాటర్‌మెయిన్‌లు, గాస్‌పైపులు పగిలిపోయాయి. టెలిఫోను లైన్లు, ఎలక్ట్రిక్ పవర్ కేబుల్స్ పడిపోయాయి. రోడ్లమీద పెద్ద పెద్ద పగుళ్ళు ఏర్పడ్డాయి. నగరం మొత్తం సర్వనాశనం అయిపోయింది. అంతటి తీవ్ర భూకంపాన్ని, నష్టాన్ని తట్టుకుని తిరిగి పుంజుకుని అభివృద్ధి పథంలో ముందంజ వేయగలగడం జపాన్‌కే చెల్లింది.

-స్వాతి

